## ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న నారాయణ కళాశాలను సీజ్ చేయాలి.

### అకాడమిక్ ఇయర్ కాకముందే 9, 10వ తరగతి విద్యార్థులకు బోధన... ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ

రాయదుర్గం, మార్చి 20 ప్రభాతవార్త:



నారాయణ స్కూల్‌ను పరిశీలిస్తున్న ఎంఈఓ నాగమణి.

విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలు పూర్తి కాకముందే 9వ తరగతి విద్యార్థుల కు పదవ తరగతి క్లాసులు బోధిస్తున్న నారాయణ స్కూల్ పై చర్యలు తీసుకోవాని, వేళ్ళకు వేలు ఫీజులు కట్టించుకుంటూ విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెబుతూ అకాడమిక్ ఇయర్ ఓపెన్ కాకముందే విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుంచి వేళ్ళకు వేలు ఫీజు కట్టించుకుంటున్న అడ్మిషన్లు నిర్వహిస్తున్న నారాయణ కళాశాలపై చర్యలు తీసుకొని, సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజినేయులు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటి సభ్యులు బంగి శివ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం నారాయణస్కూల్‌పై చర్యలు తీసుకోవాలని వారు విద్యాశాఖ అధికారికి నాగమణికి తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యావాఖ అధికారి స్పందించి స్కూల్ దగ్గరికి వెళ్లి విద్యాసంస్థలకు సంబంధించిన బుక్స్ రూమ్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. నారాయణ విద్యాసంస్థలలో అవినీతి అక్రమాలు పై సమగ్ర విచారణ జరిపంచాలని తెలిపారు. నారాయణ విద్యాసంస్థలపై ఎన్ని అవినీతి ఆరోపణలు వచ్చినా ఏ విద్యాశాఖ అధికారి కూడా పటినంచుకోవడం లేదని, తూతూ మంత్రంగా వెళ్లి విజిట్ చేయడం జరుగుతుందన్నారు. కావున జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి నారాయణ కళాశాల సీజ్ చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు కార్తీక్, వలి, నవీన్, మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కాలవకు ధన్యవాధాలు తెలిపిన గ్రామస్థులు...

డి.హీరేహాళ్, మార్చి 20 ప్రభాతవార్త:



స్మశానంలో బోరు వేయిస్తున్న దృశ్యం.

మండల పరిధిలోని పులకుర్తి గ్రామంలో చాలా సంవత్సరాల నుండి స్మశానంలో నీళ్ళు లేక ఇబ్బందులు పడుతున్నామని పులకుర్తి గ్రామస్థులు రాయదుర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు దృష్టికి తీసుకుపోవడంతో వెంటనే స్పందించి స్మశానంలో బోరు వేయించి నీటి సమస్యను తీర్చిన రాయదుర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కాలవకు గ్రామస్థులు ధన్యవాధాలు తెలిపారు. పులకర్తి గ్రామంలో ఉన్న స్మశానంలో గత కొన్ని సంవత్సరాలుగా నీళ్ళు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యేకు వివరించడం జరగిందన్నారు. వెంటనే ఆయన స్పందించి మేము అడిగిన వవెంటనే మండల కన్వనర్ హనుమంతరెడ్డితో చర్చించి గ్రామ సర్పంచ్ కురుబ దొనప్ప ద్వారా బోర్ వేయించడం జరిగిందన్నారు. కావున పులకుర్తి గ్రామస్థులు కాలవ శ్రీనివాసులకు, మండల కన్వీనర్ హనుమంతరెడ్డికి, గ్రామసర్పంచ్ కురుబ దొనప్పకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎస్సైగా ప్రసాద్ బాధ్యతలు స్వీకరణ.

రాయదుర్గం రూరల్, మార్చి 20 ప్రభాతవార్త:



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్సై ప్రసాద్

రాయదుర్గం యూసిఎస్ పోలీస్ పోలీస్టేషన్ ఎస్సైగా ప్రసాద్ నియమితులైయ్యారు. ఈ మేరకు ఉన్నతాధికారులు చిత్తూరు జిల్లా నుండి రాయదుర్గంకు బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వులు రావడంతో గురువారం ఆయన పట్టణ పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన రాయదుర్గం ఎస్సైగా విధులు నిర్వహించిన అనుభవం ఉంది. ఎన్నికల ముందు బదిలీ పై ఇక్కడి నుండి ఆయన చిత్తూరు జిల్లాకు వెళ్లారు. తిరిగి ఆయనను ఉన్నతాధికారులు రాయదుర్గంకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుపరిచితమైన రాయదుర్గంకు తిరిగి రావడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, శాంతిభద్రతల పరిరక్షణకు సీఐ జయనాయక్‌తో కలిసి పనిచేస్తానని ఆయన తెలిపారు.

## మూతపడిన సాంఘీక సంక్షేమ వసతి గృహంను పరిశీలించిన తహశీల్దార్

శెట్టూరు, మార్చి20. ప్రభాతవార్త



కదిలిన ప్రభుత్వ యంత్రాంగం

రెండురోజుల క్రితం మూతపడ్డ సాంఘీక సంక్షేమ వసతిగృహం ముందు ఎస్సి ఎస్టీమాల్టింగ్ కమిటీ సభ్యులు విద్యార్థి సంఘం నాయకులు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టిప్రభుత్వ ఉన్నతాధికారులు దృష్టికితీసుకెళ్లడం జరిగింది. మండల పరిధిలోని ములకలేడు(పెరుగు పాళ్యం)లో గత15సంవత్సరాల క్రితం మూతపడ్డ సాంఘీక సంక్షేమ వసతి గృహన్నీ పునఃప్రారంభించాలని ఈ వసతిగృహ మూత పడటం వల్ల ఎంతో మంది నిరుపేద దళితవిద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే హాస్టల్లోచదివిన విద్యార్థులు ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగారు .కావున భవిష్యత్తునుదృష్టిలో ఉంచుకొనిహాస్టల్ ను పునఃప్రారంభించాలన్నారు. ఈవిషయం వివిధ పత్రికల్లో ప్రచురితమైంది అయితే గురువారం స్థానిక తహశీల్దార్ ఈశ్వరయ్య శెట్టి ఈ విషయం పై స్పందించి ఆ వసతిగృహం నుపరిశీలించివాస్తవాలనుతెలుసుకొన్నారు ఈ సందర్భంగా పూర్తి వివరాలు సేకరించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిత్వరలోఉన్నతాధికారులనిర్ణయం మేరకు ముందుకెళ్తామన్నారు. ఇందుకు ఎస్సిఎస్టీ విజిలెన్స్ మాల్టింగ్ కమిటీ సభ్యులు, విద్యార్థి సంఘాల నాయకులు ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాలఅధ్యక్షులు అక్కులప్పమాదిగ, ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు టైగర్ వన్నూరు స్వామి, కల్యాణదుర్గంనియోజకవర్గ అధ్యక్షులు లక్ష్మణ మూర్తి లు హర్షం వ్యక్తం చేశారు.

## క్రైస్తవుల స్మశాన వాటిక స్థల ఆక్రమణపై పిర్యాదు

కంబదూరు, మార్చి 20, ప్రభాతవార్త



తహశీల్దార్ కు అర్జీ ఇస్తున్న దృశ్యం

మండలంలోని ములకనూరు గ్రామంలో క్రైస్తవుల స్మశాన వాటిక స్థలాన్ని ఆ గ్రామానికి చెందిన నారాయణ అనునతడు దౌర్జన్యంగా జెసిబిల సాయం తో సమాధులను ధ్వంసం చేసి ఆక్రమించుకున్నారని పాస్టర్లు, క్రైస్తవ సోదరులు మండల తహసీల్దారు బాలకిషన్ కు గురువారం వినతిపత్రం మూలంగా పిర్యాదు చేశారు . కబ్జా చేసిన వ్యక్తిపై తగు చర్యలు తీసుకుని , ఆక్రమణకు గురైన స్థలాన్ని తిరిగి ఇప్పించాలని క్రైస్తవ సోదరులు తహశీల్దార్ ను కోరారు.

## ఇది కక్షపూరిత ప్రభుత్వం

హిందూపురం మార్చి 20 ప్రభాతవార్త



మీడియాతో మాట్లాడుతున్న దీపిక

ఇది కక్షపూరిత ప్రభుత్వం అని హిందూపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దీపిక అన్నారు గురువారం ఆమె కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణించి ఎన్నో ఏళ్లు గడిచినప్పటికీ నేటికీ కూడా ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచి మహానేతగా ఉన్నారని అలాంటి రాజశేఖర్ రెడ్డి పేరు ఉన్న వైఎస్ఆర్ విశాఖ క్రికెట్ స్టేడియం పేరును తొలగించడం చాలా దారుణమని అన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వైసీపీ నాయకులు కార్యకర్తలను వేధింపులకు గురి చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని మహనేత వైఎస్ఆర్ పేరును మరిపించేలా చేయడమే టిడిపి పనికట్టుకుందని ఇది ఎప్పటికీ జరగదని అన్నారు తెలుగు ప్రజల ఉన్నంతవరకు తెలుగు జాతికి రాజశేఖర్ రెడ్డి పేరు చిరస్థాయిగా గుర్తుంటుందని ఆమె అన్నారు వైయస్సార్ పాలన పేద ప్రజల మనసును గెలుచుకుందని వైయస్సార్ సంక్షేమ పథకాలు నేటికీ ఆదర్శం అందంగా నిలుస్తున్నాయని అన్నారు వైయస్సార్ పేరును తొలగించడం దుర్మార్గమైన దుశ్చర్యాన్ని వైఎస్ఆర్ జిల్లాగా ఉన్న పేరును కూడా తొలగించారని పేరును వెంటనే యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న నీచమైన పనులన్నీ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు

## మహిళ ప్రాణాలు రక్షించిన పోలీసులు

హిందూపురం టౌన్ మార్చి 20 ప్రభాతవార్త



మహిళను స్టేషన్కు తరలిస్తున్న పోలీసులు

తన భర్త చనిపోయిన సమయంలో వచ్చిన బీమా సొమ్ము తన తండ్రి గంగాధర్ తనకు ఇవ్వలేదంటూ లేపాక్షి కి చెందిన మీనా మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకునేందుకు హిందూపురం రైల్వే స్టేషన్ వద్దకు వచ్చి తాను చనిపోతున్నాను తనకోసం వెతకవద్దండి అంటూ తన తల్లికి మెసేజ్ ద్వారా తెలిపి సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసింది దీంతో మీనా తల్లి లేపాక్షి పోలీసులను ఆశ్రయించి విషయం తెలిపింది లేపాక్షి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ సాయి విషయాన్ని వెంటనే హిందూపురం అప్గ్రేడ్ సిఐ చంద్ర ఆంజనేయులకు తెలిపారు దీంతో అప్రమత్తమైన ఆంజనేయులు సెల్ ఫోన్ లాస్ట్ సిగ్నల్ ట్రేస్ చేసి దాని ఆధారంగా రైల్వేస్టేషన్లో ఉన్నట్లు గుర్తించి అక్కడికి చేరుకున్నారు అప్పటికే మహిళ ఆత్మహత్య చేసుకునేందుకు సిద్ధంగా ఉండగా పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ఆత్మహత్యను అడ్డుకొని మహిళలు రక్షించారు అనంతరం మీనాకు కౌన్సిలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు మహిళ ప్రాణాలు కాపాడిన పోలీసులను జిల్లా ఎస్పీ రత్న అభినందించారు అదేవిధంగా తన కుమార్తె ప్రణాలు కాపాడిన పోలీసులకు మీనా తల్లి కృతజ్ఞతలు తెలిపారు.

## నోటి శుభ్రతతోనే ఆరోగ్యం

హిందూపురం టౌన్ మార్చి 20 ప్రభాతవార్త



మాట్లాడుతున్న డాక్టర్ విజయబాబు

నోటి ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని ఇండియన్ డెంటల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ భూపాలం విజయబాబు అన్నారు ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గురువారం హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పలువురికి దంత పరీక్షలు నిర్వహించిన వైద్యులు టూత్ బ్రష్, పేస్టులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా డాక్టర్ విజయబాబు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన నోరు ఆత్మగౌరవాన్ని పెంచుతుంది ఆరోగ్యకరమైన నమ్మకంగా ఉంటే చిరునవ్వు మొత్తం మానసిక శ్రేయస్సు జీవన నాణ్యతను మెరుగుపరుస్తుందని 150 మానసిక శ్రేయస్సు మధ్య సంబంధాన్ని పెంచుతుందని మంచి నోటి ఆరోగ్యాలవాటులకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రతి ఒక్కరు అలవార్చుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ బాబా ఫక్రుద్దీన్, డాక్టర్ అపర్ణ, వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేసుకోండి



సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

హిందూపురం మార్చి 20 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని ప్రతి ఒక్క ఓటరు ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని ఎన్నికల అధికారి జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు గురువారం హిందూపురం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా అభిషేక్ కుమార్ మాట్లాడుతూ 18 నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని 1300 పైగా ఉన్న ఓటర్ల పోలింగ్ కేంద్రాలను విభజించి కొత్తగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అలాగే ప్రతి ట్రాన్స్ జెండర్లకు ఓటు హక్కు నమోదు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో హిందూపురం తాసిల్దార్ వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, లేపాక్షి తాసిల్దార్ సౌజన్య లక్ష్మి, రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 22 నుండి కేజీబీవీలో ప్రవేశం కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోండి

బ్రహ్మసముద్రం మార్చి 20 ప్రభాతవార్త

ఈనెల 22 నుండి బ్రహ్మసముద్రం కేజీబీవీ లో ప్రవేశం కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎస్ఓ మహాలక్ష్మి పత్రిక ప్రకటనలో తెలిపారు ప్రభుత్వం కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో 2025 2026 సంవత్సరం కు సంబంధించి ఆరవ తరగతి ఇంటర్ ఫస్ట్ ఇయర్ 7 8 9 10 తరగతిలో మిగిలిన సీట్ల కోసం ఆన్లైన్ వెబ్సైట్లో ఈనెల 22 నుండి ఏప్రిల్ 11 వరకు ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే అవకాశం ఉంటుందని తెలిపారు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు పాఠశాలలో సీటు నియమించినట్లు విద్యార్థుల ఫోన్ నెంబర్లకు మెసేజ్ వస్తుందని ఎంపిక చేయబడ్డ విద్యార్థుల పేర్లు నోటీసు బోర్డులో ఉంచుతామని తెలిపారు.

## నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ నాయకులు



నూతన శుద్ధ జల ప్లాంట్ ప్రారంభోత్సవం తదుపరి మహిళలకు నీరును అందిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం రూరల్ మార్చ్ 20 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం మండలం గోళ్ల పంచాయితీ సిబావి గ్రామంలో కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు సొంత నిధులతో ఏర్పాటుచేసిన శుద్ధ జల ప్లాంట్ ను స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రారంభించడం జరిగింది వేసవికాలం దగ్గర పడడంతో కళ్యాణదుర్గం నియోజకవర్గం లో అమిలినేని సురేంద్ర బాబు అన్ని గ్రామ పంచాయతీలలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శుద్ధ జల ప్లాంట్ ఇప్పటికే చాలా గ్రామాలలో ప్రారంభించడం జరిగింది అందులో భాగంగానే ఈరోజు శిబావి గ్రామంలో కూడా ప్రారంభించడం జరిగింది సిబావి గ్రామస్తులు మరియు నాయకులు మాట్లాడుతూ ఎంతోకాలంగా ఫ్లోరైడ్ వాటర్ తో ఇబ్బంది పడుతున్నాము అలాంటిది మాకు తన సొంత నిధులతో వాటర్ ప్లాంట్ ఇచ్చినందుకు మా గ్రామం తరపు న ఎమ్మెల్యే సురేంద్రబాబు కి కృతజ్ఞతలు తెలియజేస్తూ తనకు రుణపడి ఉంటామని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం మండల పార్టీ అధ్యక్షులు గోళ్ళ వెంకటేశులు సర్పంచ్ కవితా బజ్జన్న మాజీ సర్పంచ్ రామ్మోహన్ యాదవ్ రమేష్ బాబు ఎంపీటీసీ ఓబయ్య ఉప సర్పంచ్ విజయలక్ష్మి చంద్ర నాయుడు వాటర్ షెడ్ వైస్ చైర్మన్ లింగమయ మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు స్కూల్ కమిటీ చైర్మన్ లు మాజీ సింగల్ విండో డైరెక్టర్స్ స్టోర్ డీలర్స్ రమేష్ నాయుడు నారాయణస్వామి తిమ్మరాజు వాటర్ సెట్ కమిటీ మెంబర్లు గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు మాజీ ప్రజా ప్రతినిధులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## ఎరుకల సేవా సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

కంబదూరు, మార్చి 20, ప్రభాతవార్త



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహశీల్దార్

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం నందు ఎరుకల సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం తహశీల్దార్ బాలకిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకొచ్చిన ఎరుకల సేవా సంఘానికి అభినందనలు తెలిపారు. కార్యాలయం తరుపున కూడ చలివేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం మండల అధ్యక్షుడు సుబ్బరాయుడు, గిరిజన ఐక్యవేదిక తాలూకా కన్వీనర్ సత్యం , ఎమ్మార్పీఎస్ నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం కేసులో ఇద్దరికి ఏడాది జైలు శిక్ష

### రెండు లక్షల జరిమానా

గోరంట్ల, మార్చి 20 ప్రభాతవార్త

కర్ణాటక ప్రాంతం నుండి అక్రమంగా మద్యం తరలిస్తుండగా పట్టుబడిన కేసులో ఇద్దరు ముద్దాయిలకు ఒక్కొక్కరికి ఒక్కో సంవత్సరం జైలు శిక్ష మరియు 2 లక్షల జరిమానా విధిస్తూ తీర్పువెలువడినట్లు సీఐ బోయ శేఖర్ తెలిపారు, శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణం లోని మారుతి నగర్ కు చెందిన బి శ్రీనాథ్ తండ్రి వెంకటేష్ మరియు కదిరి పట్టణం అడపాల వీధి కి చెందిన జి. డేవిడ్ నాథ్ తండ్రి రమేష్ అను ఇద్దరు కలిసి 03.08.2020 తేదీ ఉదయం 04 గంటల నందు ఎలాంటి అనుమతులు లేకుండా కర్ణాటక రాష్ట్రం నుండి అక్రమంగా కర్ణాటక రాష్ట్ర తయారీ మద్యం అయిన 240 రెడికో 8 పిఎం విస్కీ 180 ఏం ఎల్ కర్ణాటక రాష్ట్ర తయారీ మద్యం ప్యాకెట్లలను తరలిస్తుండగా అప్పటి గోరంట్ల పోలీసు స్టేషన్ ఇన్స్ స్పెక్టరు జే. జయ నాయక్ మరియు వారి సిబ్బంది, ముద్దాయిని పట్టుకుని, గోరంట్ల పోలీసు స్టేషన్ నందు ప్రోహిబిషన్ కేసు నమోదు చేసి, తదుపరి ముద్దాయిలను రిమాండుకు పంపి, పెనుకొండ కోర్టు నందు చార్జ్ షీట్ దాఖలు చేసినారు వైడ్ సీసీ న్వి.65/2023. తదుపరి పై కేసులో విచారణలో భాగంగా గోరంట్ల పోలీసు స్టేషన్ ఇన్స్ పెక్టర్ బోయ శేఖర్ ఆధ్వర్యంలో, గోరంట్ల పోలీసు స్టేషన్ కోర్ట్ కానిస్టేబుల్ కె .భాస్కర్ మరియు ఏం.నారాయణ స్వామి లు సాక్షులను కోర్టు నందు ప్రవేశపెట్టగా, పెనుకొండ కోర్టు ఏ పి పి శ్యామల వాదనలు వినిపించగా, ముద్దాయి చేసిన నేరము రుజువు అయినందున 20. 03.2025 వతేదీన పెనుకొండ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్ట్ జడ్జి ఏం. బొజ్జప్ప... ముద్దాయి అయిన శ్రీనాథ్ తండ్రి వెంకటేష్ మరియు కదిరి పట్టణం అడపాల వీధి కి చెందిన జి. డేవిడ్ నాథ్ తండ్రి రమేష్ లకు 1 సం జైలు శిక్ష మరియు 2 ,00000/ (రెండు లక్షల) రూపాయలు జరిమాన విధించ్చినట్లు గోరంట్ల పోలీసు స్టేషన్ ఇన్స్ స్పెక్టరు బోయ శేఖర్ తెలిపారు.

## ఏక గ్రీవంగా ఏపీ ఎన్జీఓ మహిళా ఉద్యోగుల ఎన్నికలు



ఎన్నికైన ఏపీ ఎన్జీవో మహిళ ఉద్యోగులు

మడకశిర మార్చి 20 ప్రభాతవార్త:

ఏపీ ఎన్జీవో అసోసియేషన్ అనంతపురము ఉమ్మడి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి కార్యదర్శి చంద్రమోహన్ మరియు మహిళా వింగ్ అధ్యక్షురాలు శ్రీమతి జమీల బేగం వారి ఆదేశాల మేరకు మడకశిర తాలూకా ఏపీ ఎన్జీవో మహిళా వింగ్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు గురువారం ఉదయం 11:00 గంటలకు స్థానిక మడకశిర మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనం నందు నూతన కార్య వర్గాన్ని ఎన్నుకొన్నారు. ఏపీ ఎన్జీవో మహిళా వింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీమతి.రాజేశ్వరి మరియు మడకశిర తాలూకా అధ్యక్షులు యల్.రాము వారి ఆధ్వర్యంలో ఎన్నికలను ఏకగ్రీవంగా నిర్వహించారు. మడకశిర తాలూకా ఏపీ ఎన్జీవో మహిళా వింగ్ అధ్యక్షురాలిగా యం.శ్రీదేవి, కోఛైర్పర్సన్ గా బి. షిఫా కౌసర్, కన్వీనర్‌గా యం.కైసర్‌బేగం, ట్రెజరర్ గా బి.లలితమ్మ , వైస్ ఛైర్పర్సన్లుగా కే.మేఘన, జి.హెచ్.హారతి, ఏ.సునీత, కె.టి.మేరీ సుందరమ్మ, కోకన్వీనర్ గా కె.లీలావతి, సంయుక్తకన్వీనర్లుగా కె.నాగమణి, కె.కావ్య, యస్. యం.రాధలనుఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. క్రొత్తగాఎన్నికైన కార్యవర్గ సభ్యలను రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీమతి.రాజేశ్వరి మరియు స్థానిక మడకశిర మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి శ్రీమతి సి. ఎల్. సోనిబాయి గారు శాలువాలతో సన్మానించి మహిళలు విధి నిర్వహణలో నిజాయితీగా పనిచేస్తూ మహిళా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో సంఘం నందు చర్చించి మహిళా ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా పోరాడాలని తెలియజేసారు. ఈ కార్యక్రమం నందు మడకశిర ఏపీ ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షులు యల్.రాము, మరియు ఏపీ ఎన్జీవో నాయకులు రమేష్ నాయక్, హరినాథ్, సిబ్గత్‌ఉల్ల, షమీ ఉల్లా, శాంతి సమరం, సుందరయ్య మరియు మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యంతో చెలగాటం

### -తుమ్మలకుంట గ్రామంలో పాచిపట్టిన ఆర్ఓ ప్లాంట్
### -శుద్ధ జల ప్లాంట్‌ను పరిశీలించిన సిపిఎం నాయకులు

చిలమత్తూరు, మార్చి 20 ప్రభాతవార్త



ఆర్ఓ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు



ట్యాంకులో పాచిపట్టిన దృశ్యం

శుద్ధ జల ప్లాంట్ల నిర్వాహకులు ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్నారని సిపిఎం నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం వేసవికాలం మొదలుకావడంతో చిలమత్తూరు మండల వ్యాప్తంగా తాగునీటి ఎద్దడి పెరుగుతోందన్నారు. ఇదే అదునుగా కోడూరు పంచాయతీ తమ్మలకుంట గ్రామంలో మిత్ర నీటి సరఫరా అస్తవ్యస్తంగా మారి శుద్ధ జల వ్యాపారం జోరందుకుందన్నారు. శుద్ధ జల ప్లాంట్‌లో నీటిని నిల్వ చేసే ట్యాంక్‌లో వున్న పాచి పట్టిన నీరు నిల్వ చేసి ఆ నీటినే ప్రజలకు పంపిణీ చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని నాశనం చేస్తూ డబ్బులు దండుకుంటున్నారన్నారు. గ్రామల్లో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్లు నెలలు తరబడి అయినా శుభ్రం చేయడం లేదని ఆరోపిస్తున్నారు. పాచి పట్టిన నీటితో వ్యాపారం చేస్తున్న మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వహకులపై చర్యలు తీసుకోని శుభ్రమైన నీటిని ప్రజలకు పంపిణీ చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## బిసి గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

చిలమత్తూరు, మార్చి 20 ప్రభాతవార్త

మహాత్మా జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతి, బ్యాక్ లాగ్ (6 నుండి 9వతరగతి వరకు), జూనియర్ ఇంటర్మీడియట్ ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు టేకులోడు ప్రిన్సిపాల్ శోభారాణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2025-26 విద్యాసంవత్సరానికి గాను 5వ తరగతి, బ్యాక్ లాగ్, జూనియర్ ఇంటర్మీడియట్ ఇంగ్లీష్ మీడియం ప్రవేశానికి విద్యార్థులను ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేసి వారికి సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. టేకులోడులో 5వ తరగతికి 80 సీట్లు, జూనియర్ ఇంటర్మీడియట్ ఎంపిసిలో 60 సీట్లు, బైపిసిలో 40 సీట్లు, ఎంఇసిలో 40 సీట్లు, సిఇసిలో 40 సీట్లు వున్నాయన్నారు. ఆసక్తిగల వారు మార్చి 25తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 5వతరగతి ప్రవేశానికి సంబంధించి ఏప్రిల్ 27వతేదీ ఆదివారం ప్రవేశపరీక్ష వుంటుందన్నారు. అలాగే బ్యాక్‌లాగ్‌కు సంబంధించి ఏప్రిల్ 28వతేదీ సోమవారం, జూనియర్ ఇంటర్మీడియట్‌కు సంబంధించి మే 4వతేదీ ఆదివారం వుంటుందన్నారు. కావునా ఆసక్తిగల వారు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు.

## రాగి, వరి పంటలను పరిశీలించిన డిఆర్‌సి ఏడిఏ

లేపాక్షి, మార్చి 20 ప్రభాతవార్త



వరి పంటను పరిశీలిస్తున్న దృశ్యం

మండలంలోని గొంగటిపల్లి గ్రామంలో సాగులో వున్న రాగి, వరి పంటలను డిఆర్‌సి ఏడిఏ సనావుల్ల గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వరిలో కలుపు నివారణ, పొటాష్ ఎరువు వాడకం ఆవశ్యకతను ఏ విధంగా వాడాలో రైతులకు వివరించారు. వరి పంట నాటిన 18-20 రోజుల తర్వాత కౌన్సిల్ ఆక్టిల్ 90 గ్రాములు ఒక ఎకరానికి వాడితే కలుపును అదుపులో వుంచవచ్చని రైతులకు తెలియచేశారు. అదేవిధంగా రాగి పంటను పరిశీలించి మేలైన రాగి రకాలైన వకుల, తిరుమల వంటి రకాలను వాడి అధిక దిగుబడి సాధించాలని ఆయన రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీలత, ఏఇఓ పుష్పలత, ఆర్ఎస్‌కె సిబ్బంది తిరుమలేష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రాయితీతో అందచేసే వ్యవసాయ పనిముట్లను సద్వినియోగం చేసుకోండి

లేపాక్షి, మార్చి 20 ప్రభాతవార్త

వ్యవసాయశాఖలో రాయితీతో అందచేసే వ్యవసాయ పనిముట్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గురువారం మండల వ్యవసాయాధికారి శ్రీలత తెలిపారు. లేపాక్షి మండలానికి ట్రాక్టర్ సంబంధిత పరికరాలు 23, పవర్ స్ప్రేయర్ 18, పవర్ వీడర్ 1, బ్యాటరీ స్ప్రేయర్ 7 అందుబాటులో ఉన్నట్లు తెలియచేశారు. కావునా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కావాల్సిన రైతులు రైతుసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని ఏఓ తెలియచేశారు.

## రైతు కి గిట్టుబాటు ధర లేక అరటి మొక్కలను నరికి వేత

కళ్యాణదుర్గం రూరల్ మార్చ్ 20 ప్రభాతవార్త



అరటి మొక్కలను నరికి వేసిన రైతు ఉమేష్

కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి గ్రామంలోని గునుపల్లి ఉమేష్ అనే రైతు మూడు ఎకరాలు సొంత పొలంలో అరటి పంటను సాగు చేశాడు పంట కోతకు రావడంతో దళార్లు కేజీ 8 రూపాయలు పంటను కోత కోయడానికి అడగటంతో మనస్థాపానికి గురైన రైతు ఉమేష్ పొలంలోని మొక్కలను నరికి వేయడం జరిగింది. పెట్టుబడి కి రూ 3 లక్షలు ఖర్చు అయిందని తెలిపాడు. మార్కెట్లో కేజీ అరటి పళ్ళు రూ 50,60 రూపాయల కేజీ అమ్ముతుండగా రైతు దగ్గరకి వచ్చేసరికి కేజీ 8 రూపాయలు అడుగుతున్నడంతో రైతు కి కన్నీటి చుక్క ఆగటం లేదు ప్రభుత్వం దళారులను గిట్టుబాటు ధరలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులకు న్యాయం చేయాలంటూ ఉమేష్ రైతు వాపోయాడు.

## సచివాలయ సిబ్బందికి నూతన బయోమెట్రిక్ డివైస్‌లు పంపిణీ

గుత్తి, మార్చి 20 ప్రభాతవార్త



డివైస్‌లను అందచేస్తున్న దృశ్యం

మండల వ్యాప్తంగా గ్రామ సచివాలయాల్లో సిబ్బందికి ఫించన్ల పంపిణీ నిమిత్తం నూతన బయోమెట్రిక్ డివైస్‌లను గురువారం ఎంపిడిఓ ప్రభాకర్‌నాయక్ పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా గ్రామ సచివాలయాల్లో ఆధునీకరించిన 123 డివైసులను ఆయన సంబంధిత కార్యదర్శులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఇఓఆర్‌డి శివాజీరెడ్డి, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ సి వర్గీకరణతోనే సామాజిక న్యాయం - ప్రభుత్వ విప్ కాలవ

అనంతపురం, మార్చి 20, (ప్రభాతవార్త బ్యూరో)

ఎస్ సి వర్గీకరణతోనే అందులోని ఉప కులాలకు సముచిత న్యాయం సాధ్యమని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు విశ్వాసం ప్రకటించారు. రాష్ట్ర అసెంబ్లీలో గురువారం జరిగిన చర్చలో ఎస్ సి వర్గీకరణకు ఆయన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఉపకులాల మధ్య ఆర్థిక అసమానతలు తొలగి విద్య, ఉద్యోగాలలో సమన్యాయం జరగడానికి వర్గీకరణ దోహదపడుతుందన్నారు. అణగారిన వర్గాలకు సముచిత స్థానం కల్పించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. అనేక కమిటీలు ఎస్ సి వర్గీకరణకు మద్దతుగా నివేదికలు సమర్పించినా.. గత టిడిపి ప్రభుత్వంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వం నుండి వర్గీకర ణను అమలు చేశారన్నారు.

ఆ తరువాత న్యాయపరమైన కొన్ని అడ్డంకులతో ఆ ప్రక్రియ ఆగిందన్నారు. ప్రధానమంత్రి మోడీ కూడా నేడు వర్గీకరణ ప్రాధాన్యత గుర్తించి ప్రకటన చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు సామాజిక న్యాయామనే అంశాన్ని తొలినాళ్లలో ఆచరణలోకి తెచ్చారన్నారు. ఆయన బాటలోనే చంద్రబాబు నడుస్తూ మైనార్టీ, దళిత, గిరిజన, వర్గాలను అక్కున చేర్చుకొంటున్నారన్నారు. పాలనలో, వ్యవస్థలో వారిని భాగస్వాములను చేయడమే కాకుండా వారి ఆలోచనలకు, సూచనలకు విలువనిస్తూ నిర్ణయాలు తీసుకొంటున్నారన్నారు. దళిత వర్గానికి చెందిన బాలయోగిని అత్యున్నతమైన లోక్ సభ స్పీకర్ స్థానంలో కూర్చోబెట్టి సభ్యులందరిచేత "అధ్యక్షా" అని గౌరవంగా పిలుపించుకొనేలా చేశారన్నారు. అణగారిన వర్గాలపై ఆయన చిత్తశుద్ధికి ఇదో తార్కాణమన్నారు.


మాట్లాడుతున్న కాలవ

ఎస్సీ వర్గీకరణపై విచారణకు ప్రత్యేక ఏకసభ్య కమిషన్ వేయించి ఆ నివేదికను నేడు సభకు సమర్పించడం పట్ల సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వాల్మీకి, బోయలను ఎస్టీల్లో చేర్చాలనే ప్రయత్నం 60 ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోలేదని ఆందోళన వ్యక్తపరిచారు. బ్రిటిష్ పాలనా కాలం నుంచి చేయని తప్పులకు శిక్ష అనుభవిస్తున్న బోయలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఎస్టీల్లో చేర్చాలన్న 60 ఏళ్ల కళను గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిజం చేయడానికి కృషి చేశారన్నారు. అయినా నేటికీ బోయల సమస్య పరిష్కారం కాలేదన్నారు. ప్రస్తుతం అంశాన్ని కూడా ముందుకు తీసుకెళ్లి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని కాలవ కోరారు.

# ఉద్యోగస్తులందరికి పాత పెన్షన్ వర్తింపు చేయండి

## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, మార్చ్ 20, ప్రభాతవార్త

2003 లో ప్రభుత్వ నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగ అవకాశాలు పొందిన ప్రభుత్వ ఉద్యోగులందరికీ పాత పెన్సన్ వర్తింపు చేయాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. విజయవాడ అమరావతి లో 15 వ రోజు గురువారం జరిగిన శాసనసభ సమావేశాల సందర్భంగా జీరో అవర్ ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఈ విషయాన్ని ప్రస్తావించారు. డిసెంబర్ 18, 2003 ఉద్యోగ నియామకాల భర్తీకి నోటిఫికే షన్ ఇచ్చిందని వీరికి 2005 లో అప్పటి ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చినట్లు తెలిపారు. దీనివల్ల ఆ నోటిఫికేషన్ తో ఉద్యోగాలు పొందిన వారు ఓపిఎస్ , ఎన్ పిఎస్ కు అర్హులని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఈ ఉద్యోగ నియామకాలకు ముందుగానే నోటిఫికేషన్ రావడం వల్ల గతంలో ఉన్న ఈ స్కీములకు వీరు అర్హులవుతారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 22 డిసెంబర్ 2003లో న్యూ పెన్షన్ స్కీమును నోటిఫై చేసిందని తెలిపారు. ఇందులో అప్పోట్లో డీఎస్సి ద్వారా ఉపాధ్యాయుల తోపాటు పోలీస్ కానిస్టేబుల్స్ ,గ్రూప్ 2 ద్వారా భర్తీ చేసిన ఇతర ప్రభుత్వ ఉద్యోగులు మొత్తం 11వేల మంది ఉద్యోగులందరూ పాత పెన్షన్ పొందడానికి వారు అర్హులన్నారు. ఆ తర్వాత కేంద్రం ప్రభుత్వం అన్ని రాష్ట్రాలను అభిప్రాయాలను కోరుతూ 03 మార్చి 2023 నోటిఫికేషన్ ఇచ్చిందని తెలిపారు. అయితే ఎన్ పి ఎస్ స్కీం కంటే ముందుగానే ఏపీలో 2003 లో ఈ ఉద్యోగ నియామక భర్తీకి నోటిఫికేషన్ రావడం వల్ల ఆంధ్రప్రదేశ్లో ఉన్న 11,000 మంది పెన్షన్ స్కీమ్ అందక వీరికి తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. అయితే 18122003 లో నోటిఫికేషన్ ఇవ్వడం వల్ల అప్పట్లో అమ లు చేసిన పాత పెన్షన్ విధానాన్ని వీరికి వర్తింపు చేసి అమలు చేయాలని ఈ ఉద్యో గులు కోరుతున్నారని తెలిపారు. మన కూటమి ప్రభుత్వంలో వీరందరికీ న్యాయం చేస్తే ఎల్లకాలం మన ముఖ్యమ ంత్రిని ప్రభుత్వాన్ని తప్పకుండా గుర్తుపెట్టుకుం టారని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

# భగవద్గీత పఠనానికి చక్కటి అనువైన ప్రదేశం ఈ దత్త పాదుక క్షేత్రం

## - మైసూర్ శ్రీ దత్త శంకరస్వామి - శ్రీ దత్త పాదుక క్షేత్రంలో ఘనంగా మండల పూజ - దత్త నామంతో మార్మోగిన శ్రీ దత్త పాదుక క్షేత్రం

పామిడి, మార్చి 20 ప్రభాతవార్త

శ్రీ అనఘా ఆత్రేయ దత్త పాదుక క్షేత్రం చాలా శక్తివం తమైనదని యోగా ద్యాన ప్రక్రియలు, భగవద్గీత పఠనానికి చక్కటి అనువైన ప్రదేశం అని మైసూర్ శ్రీ దత్త శంకరస్వామి పేర్కొన్నారు. పట్టనంలోని శ్రీ అనఘా ఆత్రేయ దత్త పాదుక క్షేత్రం నందు మైసూర్ శ్రీ దత్త శంకరస్వామి గురువారం నవగ్రహ ప్రతిష్ఠ అనంతరం మండల పూజను ఘనంగా నిర్వహించారు. భక్తి అంటేనే మనందరం దేవుడికి కృతజ్ఞతలు తెలుపుకోవటం అన్నారు. దేవుడు మనకు ప్రతిదీ ఉచితంగా అందిస్తున్నాడని వాటన్నింటికీ రుణం తీర్చుకోవాలని తెలిపారు. శ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీ ప్రతిష్టించిన ఈ ప్రదేశాన్ని సందర్శించి ఇక్కడ 10 నిమిషాలు గడుపగలుగుతే అనుకున్న కోరికలన్నీ నెరవేరుతాయని తెలియజశారు. ప్రతిఒక్కరికీ జీవితంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి నిత్యం భగవద్గీత పఠనం చేయాలన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. పెద్దఎత్తున హాజరైన భక్తాదులు చేసిన దత్త నామంతో శ్రీ అనఘా ఆత్రేయ దత్త పాదుక క్షేత్రం మార్మోగింది. ఈకార్యక్రమంలో శ్రీ శ్రీ గురుదత్త సేవా సమితి సభ్యులు ఎన్ఎస్ఎం శ్రీధర్, ఎం. హెచ్. లక్ష్మి నారాయణరెడ్డి, శ్రీరాములు, అర్చకులు అమరేంద్ర, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.


ప్రత్యేక అలంకరణలో అనఘాదేవి దత్తాత్రేయస్వామి


.నవగ్రహ శాంతి హోమంలో మైసూర్ శ్రీ దత్త శంకరస్వామి

# ప్రశాంతంగా ముగిసిన ఖాద్రి నృసింహుని రథోత్సవం

## - అడుగడుగునా భద్రత - జిల్లాఎస్పీ వి.రత్న స్వీయ పరిరక్షణ - పోలీసు అధికారులకు, సిబ్బందికి సూచనలు - రథోత్సవం ముగిసేవరకు అవిశ్రాంతంగా ఖాకీల విధులు - సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపిన జిల్లా ఎస్పీ


పట్టణంలో పర్యటిస్తున్న ఎస్పి


కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్న జిల్లా ఎస్పీ రత్న


రథోత్సవం సందర్భంగా సిబ్బందితో వివరాలను అడిగి తెలుసుకుంటున్న జిల్లా ఎస్పీ

కదిరి, మార్చి 20 ప్రభాతవార్త

కదిరి పట్టణంలో జరిగిన శ్రీలక్ష్మినరసింహుని బ్రహ్మ రథోత్సవం ప్రశాంత వాతావరణం మధ్య గోవింద నామస్మరణతో కదిరి పురవీధుల్లో కేవిగా సాగింది. వారం రోజులుగా ఆధ్యాత్మిక శోభతో అలరారిన ఖాద్రి నృసింహుని రథోత్సవం పటిష్టమైన పోలీసు బందోబస్తు మధ్య ప్రశాంతంగా ముగిసింది. వారం రోజులుగా జిల్లా ఎస్పీ వి.రత్న కదిరి ఉత్సవాల నేపథ్యంలో పకడ్బందీ ప్రణాళికతో బందోబస్తు నిర్వహించేలా అన్ని రకాల చర్యలు తీసు కున్నారు. ముఖ్యంగా గురువారం ఖాద్రి నృసింహుని రథోత్సవం సందర్భంగా లక్షలాదిగా తరలి వచ్చిన భక్తులకు ఎక్కడ ఏ చిన్నపాటి అంతరాయం కలగకుండా బందోబస్తు నిర్వహించడం అభినందనీయం. కాగా లక్ష్మినరసింహస్వామి రథోత్సవం ప్రారంభమైనప్పటినుంచి వేడుక ముగిసే దాకా జిల్లా ఎస్పీ స్వయంగా పర్యవేక్షించారు. అడుగడుగునా భద్రతను పెంపొందించేలా పోలీసు సిబ్బందికి సూచనలిస్తూ ముందుకు సాగారు దేవాలయం లోపల, సమీపంలో, వాహనాల పార్కింగ్ తదితర ప్రాంతాలను పోలీస్ అధికారులతో కలిసి ఉదయం నుంచే పరిశీలించి, బందోబస్తు ఏర్పాట్లపై సూచనలు చేశారు. డి.ఎస్.పిలు, సిఐలు, ఎస్సైలు, ప్రత్యేక పోలీసు బలగాలతో, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ రథోత్సవం విజయవంతంగా ముగిసింది. గత అనుభవాలను పోలీసు దృష్టిలో ఉంచు కొని ఈ రథోత్సవానికి కావాల్సిన అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లు, బందోబస్తు ఏర్పాటు చేయడం తో భక్తులు ప్రశాంతంగా స్వామిని దర్శించుకోవడానికి వీలు కలిగింది. పోలీసు సిబ్బంది విధుల గురించి ముందే అధికారులకు జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేయడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు ఆలయ ఈఓ, చైర్మన్, రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులతో కలిసి ఎస్పీ మాడవీధులలో రథోత్సవానికి ముందే పర్యటిస్తూ ఏర్పాట్లను పర్య వేక్షించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సిస్టమ్, డ్రోన్, సీసీ కెమెరాలతో రథోత్సవం ప్రాంతంతో పాటు పరిసరాలను పోలీసులు జల్లెడ పట్టారు. దీంతో తెలుగు రాష్ట్రాల నుండే గాక కర్ణాటక, తమిళనాడు నుండి తరలివచ్చిన అసంఖ్యాకమైన భక్త జనానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదు. భద్రతాపరమైన అన్ని ఏర్పాట్లను పోలీసు శాఖ చేయడంతో భక్తులు సులభంగా స్వామిని దర్శించుకుని తమ తమ ప్రాంతాలకు క్షేమంగా తిరిగి వెళ్లారు. ఎలాంటి దొంగతనాలు జరుగకుండా ప్రత్యేక క్రైమ్‌టీమ్‌లను అనంతపురం, సత్యసాయి, కర్నూలు, నంద్యాల, కడప, తిరుపతి జిల్లాల నుండి 60 మంది క్రైమ్ పోలీసులు విధులు నిర్వర్తించారు. ట్రాఫిక్‌ను నియంత్రిస్తూ, పార్కింగ్ స్థలాల వద్ద సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పోలీసులు అంకిత భావంతో విధులు నిర్వర్తించిన పోలీస్ అధి.కారులను, వివిధ శాఖల అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ రథోత్సవ వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన, ప్రజా ప్రతినిధులకు, కదిరి పట్టణ ప్రజలకు మీడియా ప్రతినిధులకు, కృతజ్ఞతలు తెలిపారు.

# అనంతపురం తాజా రాజకీయాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

## - అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత సీఎంని కలిసిన ఎమ్మెల్యే

అనంతపురం అర్బన్, మార్చి 20 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించారు. అసెంబ్లీ సమావేశాలు ముగింపు నేపథ్యంలో సీఎం ఛాంబర్ కు వెళ్లి ఆయన్ని కలిశారు. అర్బన్ నియోజకవర్గంలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల గురించి చర్చించారు. మొత్తం పరిస్థితుల గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీశారు. అన్ని అంశాలను ఎమ్మెల్యే దగ్గు పాటి కూలంకశంగా వివరించారు. మరోవైపు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. ముఖ్యంగా డంపింగ్ యార్డ్ తరలింపు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మరువ వంక ప్రొటెక్షన్ వాల్ తోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చిం చారు. అన్ని అంశాల మీద ముఖ్యమంత్రి చంద్ర బాబు సానుకూలంగా స్పందించారు. ఈ బడ్జెట్‌లోనే నిధులు కేటా యించేలా చూస్తామని హామీ ఇచ్చినట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

# జిల్లా వ్యాప్తంగా డ్రోన్ల వినియోగం విస్తృతం చేయండి

## - జిల్లా ఎస్పి పి.జగదీష్

అనంతపురం కలెక్టరేట్, మార్చి 20 ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా డ్రోన్ల వినియోగం విస్తృతం చేయాలని జిల్లా ఎస్పి పి.జగదీష్ పేర్కొన్నారు. రోజువారీ విధుల్లో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, అసాంఘిక కార్యకలాపాల కట్టడి, ట్రాఫిక్ నిర్వహణ, బందోబస్తు, సమస్యాత్మక గ్రామాల్లో నిఘా కొనసాగిస్తూ జిల్లా వ్యాప్తంగా డ్రోన్ల వినియోగం విస్తృతం చేయాలని జిల్లా ఎస్పి ఆదేశించారు. డ్రోన్ టెక్నాలజీని విరివిగా వాడుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఓపెన్ డ్రింకింగ్, గాంబ్లింగ్, అసాంఘిక కార్యకలాపాలు గుర్తించినప్పుడు తప్పకుండా వీడియో తీయాలన్నారు. రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలు, ఓపెన్ డ్రింకింగ్, తదితర ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్ కోసం బాగా వినియోగించాలన్నారు. మైనర్లు వాహనాలు నడిపినా, వాహనదారులు హెల్మెట్ ధరించకపోయినా, ఓవర్‌లోడ్‌తో వెళ్తున్నా ముందే పసిగట్టి పారదర్శకంగా చర్యలు తీసుకునే వీలుందన్నారు. అంతేకాకుండా లారీలు, లగేజ్ వాహనాలు, భారీ వాహనాల్లో ఏమి తరలిస్తున్నారో పసిగట్టాలన్నారు. వాహనాలపైకి ఎక్కి నిశితంగా తనిఖీలు చేయకుండానే కింద నుండే డ్రోన్లు ఫ్లై చేసి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలన్నారు. పేకాట, మట్కా, క్రికెట్ బెట్టింగ్, తదితర అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్ట కోసం డ్రోన్లు ఎగురవేయాలన్నారు. ముఖ్యంగా శివారు ప్రాంతాలు, కాలనీలు, నిర్మానుష్య ప్రాంతాల్లో నిఘా వేయాల న్నారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మున్సిపాలి టీలు, మండల కేంద్రాల్లో ఉదయం నుండి రాత్రి వరకు ట్రాఫిక్ సరళిని పర్యవేక్షించాలన్నారు. ట్రాఫిక్ ఉల్లంఘనలను గుర్తించడానికి. ప్రమాద దర్యాప్తుల్లో సహాయం కోసం డ్రోన్లను ఉపయోగించాలన్నారు. ఫ్యాక్షన్ ప్రభావిత, సమస్యాత్మక గ్రామాల్లో ప్రతీ రోజు డ్రోన్లు ఎగురవేయాల న్నారు. ఆయా గ్రామాల్లోని పరిస్థితులను డ్రోన్ల నిఘా ద్వారా పసిగట్టాలన్నారు. ఆయా గ్రామాల్లో డ్రోన్లు ఫ్లై చేయడం వల్ల మిద్దెలపై చట్ట వ్యతిరేకంగా ఏవైనా నిల్వ చేసుకున్నా తెలిసిపోయి ముందస్తు చర్యలు చేపట్టే వీలుందని ఆయన తెలియచేశారు.


. డ్రోన్‌తో నగరంలో పర్యవేక్షిస్తున్న దృశ్యం

# సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలకు సిఫార్సు చేస్తాం..!

## - దేవాదాయ ధర్మాదాయశాఖ జిల్లా సహాయ కమీషనర్ కె.అదిశేషనాయుడు - హుండీ లెక్కింపులో అవకతవకలపై పెన్నహోబిళంలో విచారణ చేపట్టిన ఏసీ - ఆలయంలో జరుగుతున్న అక్రమాలపై అనేక పిర్యాదులు ఉన్నాయని వెల్లడి


హుండీలోంచి తీయించిన ముడుపులోని ఆభరణాలను నిలువు దోపిడి సమర్పించిన భక్తురాలి భర్త సమక్షంలో పరిశీలిస్తున్న దేవాదాయశాఖ జిల్లా సహాయ కమీషనర్ కె.అదిశేషనాయుడు


ముడుపులు సమర్పించిన భక్తుడు ఆమిద్యాలకు చెందిన వేలూరు రంగయ్యతో మాట్లాడుతున్న జిల్లా సహాయ కమీషనర్ కె.అదిశేషనాయుడు


ముడుపు గురించి ప్రశ్నించిన అర్చకుడు బాలాజీతో మాట్లాడుతున్న జిల్లా సహాయ కమీషనర్ కె.ఆదిశేషనాయుడు

ఉరవకొండ, మార్చి 20 ప్రభాతవార్త

పెన్నహోబిళం లక్ష్మి నరసింహస్వామి ఆలయ ంలో జరిగిన హుండీ లెక్కింపులో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి సీసీ కెమెరాల్లో నమోదైన ఫుటేజీలను పూర్తిగా పరిశీలించి బాధ్యులెవరని గుర్తించిన తరువాత వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం కోసం ఉన్నతాధి కారులకు సిఫార్సు చేయడం జరుగుతుందని దేవాదాయ ధర్మాదాయశాఖ జిల్లా సహా య కమీషనర్ కె.అదిశేషనాయుడు తెలిపారు. ఆలయంలో ఈనెల 18న జరిగిన హుండీ లెక్కింపులో ఒక భక్తురాలు నిలువుదోపిడి ఇచ్చి స్వామివారికి హుండీలో వేసిన బంగారు నగల ముడుపును మాయం చేయడం, లెక్కింపు అనంతరం ముడుపు గురించి అర్చకుడు బాలాజీ ప్రశ్నించడంతో అవుట్ సోర్సింగ్ స్వీపర్ ముడుపు మూట దొరికిందని ఈవో సాకే రమేష్‌బాబుకు తెచ్చి ఇవ్వగా ఆ ముడుపును తిరిగి ఈవో హుండీలో వేయించిన విషయం వెలుగు చూడటంతో గురువారం సాయంత్రం జిల్లా ఏసీ ఆలయానికి చేరుకొని సమగ్ర విచారణ చేపట్టారు. ఆలయ ఈవో సాకే రమేష్‌బాబు, స్వామివారికి నిలువు దోపిడి సమర్పించిన భక్తురాలు వేలూరు వనజాక్షి భర్త వేలూరు రంగయ్య సమక్షంలో ప్రధాన ఆలయంలోని హుండీను తెరిపించి అందులోని ముడుపును బయటికి తీయించి అందులో నగలు ఉన్నాయో లేదో అందరి సమక్షం లో పరిశీలించారు.

అనంతరం హుండీ కౌంటింగ్ హాల్‌లోని సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించి అన్నదాన సత్రంలోని బియ్యం నిల్వలు మాయమ య్యాయన్న పిర్యాదుతో వాటిని పరిశీలించారు. అనంతరం జిల్లా ఏసీ కె.ఆదిశేషనాయుడు మీడియాతో మాట్లాడుతూ కొన్ని పిర్యాదు రావడంతో తాను ఈనెల 18వ తేదీన జరిగిన హుండీ లెక్కింపునకు స్వయ ంగా హాజరయ్యా నన్నారు. కౌంటింగ్ ముగిసిన తరువాత డబ్బును బ్యాంకు అధికారులకు అప్పజెప్పామన్నారు. హుండీలో వెండి వస్తువులు రావడంతో వాటిని అప్రైజర్ ఆధ్వర్యంలో విలువ కట్టాల్సి ఉండటంతో వాటిని తిరిగి హుండీలోనే వేయించానన్నారు. అయితే బంగారం ఏదీ రాలేదని రికార్డు చేయడం జరిగిందని అయి తే తాను వెళ్లిపో యిన తరువాత ఒక భక్తురాలు ఇచ్చినటువంటి నిలువు దోపిడి ముడుపు మూట దొరికిందని తెలిసి ందని అయితే ఈ విష యాన్ని ఈవోగాని సిబ్బ ందిగాని తన దృష్టికి తీసుకు రాలేదన్నారు. గురువారం తనకు ఇతరుల ద్వారా తెలియడ ంతో వాస్తం ఏమిటో తెలుసుకోవడానికి తాను ఆలయానికి చేరుకొని హుండీ ను నిలువు దోపిడి ఇచ్చిన సదరు మహిళా భక్తురాలి భర్త సమక్షంలో తెరిపిం చి చూడగా అందులో చిన్న ముక్కు పుడక మినహా అన్ని నగలు ఉన్నాయని గుర్తించామన్నారు. సీసీ కెమెరాల్లో నమోదైన ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించి బాధ్యులెవరనేది గుర్తిస్తామని జిల్లా ఏసీ కె.అదిశేషనాయుడు వివరించారు.


: భక్తురాలు నిలువు దోపిడి సమర్పించిన బంగారు ఆభరణాలు

**భక్తులిచ్చే కానుకలు కాజేయాలని చూడటం క్షమించరాని నేరం :** భక్తులు స్వామివారికి ఎంతో భక్తిగా సమర్పించే కానుకలు, నిలువు దోపిడి సొమ్మును కాజేయాలని ప్రయత్నించడం క్షమించరాని నేరమని ఇలాంటి వారిని ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్వామివారికి నిలువు దోపిడి సమర్పించి ఆమిద్యాల గ్రామానికి చెందిన భక్తురాలు వేలూరు వనజాక్షి భర్త వేలూరు రంగయ్య అన్నారు. ఆయన ఆలయంలో విలేఖంరులతో మాట్లాడుతూ తాను బ్లాక్ ఫంగస్ వ్యాధి బారిన పడి బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో 3 నెలలు చికిత్స తీసుకుంటూ కోమాలోకి వెళ్లడంతో నా భార్య వనజాక్షి నా ఆరోగ్యం కుదుటపడితే నిలువు దోపిడి ఇస్తానని స్వామివారికి మొక్కుకోగా తాను కోలుకొని ఇంటికి వచ్చానన్నారు. రెండు సంవత్సరాల తరువాత గత ఏడాది డిసెంబర్ 7న ఆయానికి వచ్చి అర్చకుడు బాలాజీ సమక్షంలో నా భార్య వనజాక్షి నిలువు దోపిడి ఇచ్చి వంటిపై ఉన్న నగలన్నింటినీ మూటకట్టి ప్రధాన హుండీలో వేశామన్నారు. హుండీ లెక్కింపు రోజు నిలువుదోపిడి ముడుపును తీసి తూకం వేయించి మీకు సమాచారం ఇస్తామని అధికారులు చెప్పారని అయితే తమకు సమాచారం లేదన్నారు. హుండీ లెక్కింపులో ముడుపు లేకుండా చేసి స్వీపర్‌కు దొరికిందని నమ్మశక్యం కాని విధంగా వ్యవహరించారన్నారు. జిల్లా అధికారులు విచారణ జరిపి బాధ్యలపై చర్యలు తీసుకొని భక్తుల మనోభావాలను కాపాడాలని ఆయన కోరారు.

# నియోకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేయండి - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, మార్చి 20 ప్రభాతవార్త

నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్‌కు గురువారం శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఆమె డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో మాట్లాడుతూ. నియోకవర్గ పరిధిలో కరువు మండలాలకు వేసవి కలాం దృష్ట్యా నీటి ఎద్దడి దృష్ట్యా ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే నియోజకవర్గ పరిధి మొత్తం గ్రామీణ ప్రాంతాలు ఉన్నాయని, రూరల్ అభివృద్ధి కోసం ఎక్కువగా నిధులు విడుదల చేయాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ వినతి చేశారు. జలజీవన్ మిషన్ కింద నిలిచి పోయిన పనులను తిరిగి ప్రారంభించాలని ఆమె కోరారు. సమస్యలపై ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.


డిప్యూటీ సీఎంకు వినతిపత్రం అందజే స్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

# వాల్మీకుల 6 దశాబ్దాల పోరాటానికి న్యాయం చేయండి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం, మార్చి 20 ప్రభాతవార్త బ్యూరో

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చా లంటూ గత 6దశా బ్ధాలుగా చేస్తున్న పోరాటానికి న్యాయం చేయా లని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అసెంబ్లీలో విజ్ఞప్తి చేశారు. గురువా రం జరిగిన సమావేశాల్లో ఎమ్మెల్యే సునీ త మాట్లాడుతూ.. మొదటి నుం చి వాల్మీకులకు అన్ని విధాలుగా ప్రాధా న్యం కల్పించింది తెలుగు పార్టీనేనన్నా రు. గతంలో వాల్మీ కులు ఎస్టీ జాబి తాలో ఉండేవారని.. కానీ అప్పట్లో కొన్ని పరిస్థితుల కారణ ంగా బీసీ లుగా మార్చారన్నారు. పక్క రాష్ట్రంలో వాల్మీకులు ఎస్టీ జాబితాలో ఉన్న విషయా న్ని సభ దృష్టికి తీసుకెళ్లారు. వాల్మీకుల ఆవేదనను గుర్తించి గతంలో ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు వాల్మీకుల్ని ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై ఇదే అసెంబ్లీ తీర్మానం చేశారన్నారు. అంతే కాకుండా ఆ తీర్మాణాన్ని కేంద్రా నికి కూడా పంపామని, కానీ ఆ తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం వాల్మీకు లకు ద్రోహం చేసేలా వ్యవహరి ంచిందన్నారు. వాల్మీకి బోయలను ఎస్టీల్లో చేర్చే విషయంపై ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసి, సమస్యల్ని మరింత జఠిలం చేసిందన్నారు. పైగా బోయల్ని ఒక్కో ప్రాంతంలో ఒక్కోలా చూసే విధంగా వ్యవహరించిందన్నారు. ఇప్పుడు మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్ర బాబునాయుడు ఉన్న నేపథ్యంలో కేంద్రానికి పంపిన అసెంబ్లీ తీర్మాణాన్ని పరిశీలించి, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలన్నారు. ఇప్పుడున్న గిరిజనుల రిజర్వేష న్లకు ఏమాత్రం ఇబ్బంది లేకుండా వాల్మీకుల్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు..

# దరఖాస్తు చేసిన మూడు నెలల్లోపు వ్యవసాయ విద్యుత్ సర్వీసులు ఇవ్వండి.... అసెంబ్లీలో ప్రభుత్వ విప్ కాలవ.

రాయదుర్గం, మార్చి 20 ప్రభాతవార్త:

ధరఖాస్తు చేసిన మూడు నెలల్లోపు ప్రతి రైతుకు కొత్త వ్యవసాయ విద్యుత్ సర్వీసులు మంజూరు చేయాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలో గురువారం ఆయన మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో విద్యుత్‌పై ఆధారపడ్డ వ్యవసాయ రంగం అనేక సమస్యలు ఎదుర్కొంటోందని ఆందోళన వ్యక్తపరిచారు. దరఖాస్తు చేసి ఏడాదిన్నరైనా వ్యవసాయ సర్వీసులు ఇవ్వటంలో తీవ్ర జాప్యం జరుగుతోందన్నారు. వెనుకపడ్డ రాయదుర్గం ప్రాంతంలో 2025 జరవని నాటికి 513మంది ధరఖాస్తుదారులు ఎదురు చూస్తుండగా కేవలం 36మంజూరు చేశారని వివరించారు. 600-700అడుగులలోతు తవ్వినా నీరు పడటం లేదన్నారు. ఒకవేళ ఎవరికైనా నీరు పడ్డా విద్యుత్ సర్వీసులు ఆలస్యం కారణంగా పంటలు వేసుకోలేని పరిస్థితులున్నాయన్నారు. 12సబ్‌స్టేషన్లు మంజూరైన నేటికి పనులు జరగలేదన్నారు. కొత్త విద్యుత్ లైన్ల ఏర్పాటుకు 464కిలో మీటర్ల కాండేన్సర్(అల్యూమినియం వైర్) కావాల్సి ఉందన్నారు. త్వరిత గతిన వీటిని మంజూరు చేయడంతో పాటు వ్యవసాయ సర్వీసులు వెంటనే మంజూరుచేసి రైతాంగాన్ని ఆదుకోవాలని విన్నవించారు.